Date : 30-Apr-2012 | Edition : Hyderabad | Page No.: 5 | Page Name: n.a. | Size: 103.25 sq. cm

Sector: Others | Circulation: 101730 | AVE: INR 23230.45 | Frequency: Daily

Publication: Andhra Jyothi - Hyderabad Andhra Jyothi | Title: 7Up dance competitions

News Monitored for: Pepsi - Brands

# ఉల్లాసంగా 'సెవెన్ అప్' డ్యాన్స్ పోటీలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 29 (ఆన్‌లైన్): సెవెన్ అప్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్యాన్స్ పోటీలు ఉత్కంఠ రేకెత్తించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన పోటీలలో 200పైగా గ్రూపులు పాల్గొన్నాయని, ఒక్కో గ్రూపులో ఏడుగురు అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్నారని మురళీధర్‌గౌడ్ తెలిపారు. గతవారంలో గుంటూరు, విశాఖపట్నం, విజయవాడలలో నిర్వహించామని అక్కడ కూడా 230 గ్రూపులు పోటీల్లో పాల్గొన్నాయని తెలిపారు. ఒక జట్టుకు ముగ్గురిని ఎంపికచేసి మే 23వ తేదీన సెమీఫైనల్ నిర్వహిస్తామని, జూన్ 3వ తేదీ గ్రాండ్ ఫైనల్ ఉంటుందని, విజేతకు రూ.51లక్షలు నగదు బహుమతి, రన్నర్స్‌కు విలువైన బహుమతులు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ పోటీలకు రాంప్రసాద్ న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.



ఓ గ్రూపు నృత్య ప్రదర్శన



© Andhra Jyothi - Hyderabad Andhra Jyothi

www.andhrajyothy.com